Their exceptional teaching skills, coupled with boundless love and care, have not only imparted knowledge but have also impacted 120 young learners in ways that words cannot express. Their efforts have undoubtedly left an indelible mark on each child, inspiring them to reach for the stars.

We thank them for embodying the true essence of teaching and for being shining examples of compassion and excellence. The impact of their contribution will be felt for years to come, and we are immensely grateful for their invaluable support.

We hope, these Teachers will pave the way for Super 60 in coming years in Telangana. - **Balachandra**

## Teaching @ Super 60

Interacting with Super60 students to share my subject knowledge and making them even more better gave great me a great experience. I am happy to serve the cause on the platform of abhaya which is adding value to many lives. - **Rajesh, Teacher.**



## పండగ @ సూపర్ 60

30 రోజులలో పిల్లలకు విలువలతో కూడిన విద్య, మంచి ఆహారము, మంచి అలవాట్లను అందించడం నన్ను బాగా ఆకట్టుకున్నాయి. యోగ అనునది శరీరానికి వ్యాయామం లాంటింది ఐతే , ఉత్తిష్ఠత అనునది మనస్సుకు వ్యాయామం లాంటి. ఈ తరగతులను బ్రహ్మ ముహూర్తంలో పెడతారు. ఉగాది, శ్రీ రామ నవమి వంటి పర్వదినాలను భారతీయ సంస్కృతితో సంప్రాదాయబద్ధం గా పిల్లలకు తెలియ పరచడానికి జరిపించారు. ఇందులో నేను కూడా భాగమైనందుకు చాలా ఆనందంగా ఉంది. ప్రతి రోజూ ఒక పండగ లాగా సాగింది - **మోహన్ కుమార్, వార్డెన్, సూపర్ 60.**



## Sponsors @ సూపర్ 60

ఉచిత విద్య శిక్షణ అందిస్తూ ఎంతో మంది విద్యార్థుల బంగారు భవితకు బాటలు వేస్తున్న అభయ నిస్వార్ధ సంస్థలకు నా ధన్యవాదములు. అంతేకాకుండా ఈ సూపర్ 60 కార్యక్రమానికి చేయూత నిచ్చి ప్రోత్సాహం అందిస్తున్న Laurus Labs, BGR Mining, Bi Mining, Acuvate తదితర సంస్థలకు నా హృదయ పూర్వక ధన్యవాదములు. ఇలాంటి మహత్కార్యం లో నేను కూడ ఉడుతా భక్తి లా సహాయం చేయడానికి అవకాశం కల్పించిన అభయ, నిస్వార్ధ సంస్థలకు నా కృతజ్ఞతలు. సమాజం అభ్యున్నతి కోసం నా వంతు సహాయం తప్పక అందిస్తానని ప్రమాణం చేస్తున్నాను. - **C. S. నాగరత్న, ఉపాధ్యాయిని, సూపర్ 60**



## Change @ Super 60

I am associated with Super 60 for the past 3 years. In the present times of indiscipline, social media distraction, poor skills, diminished moral values etc., super 60 has emerged as a becon of hope rehabilitating many lives, infusing life and making heavenly difference to our contry. Students are enjoying 30 days coaching and there is so much learning is observed in them , speaking confidently on the stage, developing many life skills and following good life style. Hatts off To the team for building such value based citizens to the nation. - **Dr T Badroon, Teacher, Super 60**



abhaya Niswartha Foundation Super 60 facilitates children to improve their educational and life standards in a holistic way. Every thought, every speech, every act is a motivation here. This programme is creating many memories in life. They way children growing, mingling with us make us to feel contentment. My best wishes to all the children, faculty, staff and founders of the programme. **-U. Sailaja, Biological Science Teacher.**



## 24hrs @ Super 60

I came to know about super 60 through our biology madam Padmavati and passed different levels of examination to attain coaching in this campus. The campus is as peaceful as prashanti nilayam, abode of my ditey. This is such a unique coaching centre providing free education, lovely divine food cooked by Lakshmi aunty, kits containing bag, books, yoga mat etc., They made us to learn housekeeping, gardening, kitchen service, food service, Cleanliness and discipline through karma yoga.

Our 24 hrs schedule is utilised with the division of time for Uttistatha, yoga, karma yoga, teaching & study period, games time,food time, exam time and resting time. Our every moment will be filled with happiness here. I feel that whole world should be blessed with super 60 coaching centers. I want to become a good servant for this nation like Balachandra sir. Feeling blessed to be here. - **Shiva Prasad, Super 60 Student, Chinna Raju palli.**



## Venkat @ Super 60



మన అందరి ఆత్మీయుడు, గణిత శాస్త్ర ఉపాధ్యాయుడు, స్వచ్ఛంద సేవకుడు, సామాజిక కార్యకర్త మరియు మన నాయకుడు శ్రీ వెంకట్ గురూజీకి పుట్టినరోజు శుభాకాంక్షలు! విద్య మరియు సేవ పట్ల ఆయనకున్న అచంచలమైన నిబద్ధత అతను చేసే ప్రతి పనిలోనూ ప్రకాశిస్తుంది. తన అవిశ్రాంత ప్రయత్నాల ద్వారా, అతను జ్ఞానాన్ని అందించడమే కాకుండా, ఆశయాలకు జీవం పోసాడు. మరియు అసంఖ్యాక పేద విద్యార్థుల జీవితాలను మార్చాడు. విద్య, సాధికారత & పర్యావరణ రంగాలలో అతని కార్యక్రమాలు నిజంగా మెచ్చుకోదగినవి. సూపర్ 60 మరియు నిస్వార్థ ఫౌండేషన్ కార్యక్రమాలలో కనిపించే నిస్వార్థ సేవకు ఆలంబన వారే. అవసరమైన వారికి అవకాశాలను అందిస్తుంటారు. అతని అంకితభావం తరగతి గదికి మాత్రమే పరిమితం కాలేదు విద్యార్థులు మరియు సమాజ హృదయాలను కూడా స్పృశించింది. ఈ రోజు, మనము అతని పుట్టినరోజును జరుపుకుంటున్నప్పుడు, అతను చూపిన ప్రగాఢమైన ప్రభావాన్ని గుర్తుకు తెచ్చుకుని మనం కూడా ఇతరులకు అదే ఆనందం పంచుతూ ప్రేరణను కల్పించే దిశలో పయనిద్దాం. ఇలా అనేక సంవత్సరాల మార్పుకు మరియు ప్రకాశవంతమైన భవిష్యత్తుకు రూపకర్త లుగా మారదాం. వారికి మరొక్క సారి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుకుందాం - **బాలచంద్ర**

## Utthishtatha @ Super 60

In uttisthatha class ,every day we read one topic in compass book, it's like modern epic giving right directions to all age groups. After listening to Swamy Balachandra story with many difficulties, I felt like making it a flim. I have never seen such an amazing personality. During meal times we do food prayer in different languages. There is no caste, creed and religion to stay here. I will definitely tell



my ask the juniors to give super60 entrance exam. Many students should benefit and be happy like me. - **Y.Charan, Super60 Student.**

Seen many poor meritorious students working hard to crack the exams. But hardwork alone is not sufficient. Education, guiding mentors, discipline plays vital role in students life. Super 60 is allowing us to turn every stone with the provision of above said essentials. We are grateful to abhaya Niswartha .- **Mokshagna, Super60 Student**



## The Theme @ Super 60:


The main theme of this programme is to wake up inner conscience, real



personality and Spirituality apart from worldly education. We are blessed to attend super60. - **Sidharthachary, Super60 student.**

## Learning @ Super 60

Like Never before and never after, We learned many wonderful things for life ahead. Students trained at Super 60 have ability to become great citizens taking it forward. Compass is such an encyclopaedia covering all the aspects of problems and providing solutions. Amazed knowing about founder story.- **Punith, Super60 Student.**



## Learning @ Super 60

As the name abahyaNiswartha indicates, selfless abhayam has been showered on all of us. We learnt N number of things per day like prayers, festival The teaching is very different when compared to private coaching centers. (We learned three types of prayers before eating. We also learned how to manage the time in such a way that every minute will be used. We also improved our communication skills by interacting directly with our new friends. - **Jyothi Swarup**



We realised the importance of food and we don't waste food here, because each and every grain is precious. So many corporate companies are helping us. We are blessed to learn End of education is character. - **Jashwanth, Super60 Student**



# abhaya Home of Happiness
## Latest Update









అభయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే అభయ ఆనంద నిలయం ఏ ఆధారం లేని 15 మంది వృద్ధులకు అభయమిస్తోంది. వయస్సు 70 సంవత్సరాలు పైబడటంతో ప్రతీ నెల డాక్టర్ శూల పాణి గారు అందరికీ ఆరోగ్య పరీక్షలు చేసి మందులు వ్రాస్తున్నారు. స్వప్న, లక్ష్మమ్మ మంచానికే పరిమితం అవడం వలన మంచం దగ్గరే అన్ని అవసరాలు సమకూరుస్తాము.

ఈ నెలలో డా.సాయిలత మరియు డా. తిరుమలేశ్ అభయ హోం కి వచ్చారు. ప్రతి ఒక్కరినీ పరీక్షించి పుస్తకములో రికార్డు చేశారు. పల్స్, బీపీ చూడటం, షుగర్ టెస్ట్ చెయ్యడం, బరువు తూకం చెయ్యడం వంటి విషయాలను నాకు నేర్పించారు. ఎండాకాలంలో తీసుకోవాల్సిన ఆహారం, విశ్రాంతి, జాగ్రత్తల గురించి ఎవరికి సంబంధించిన సూచనల గురించి వారికి తెలియ జేశారు.

మమత రోజీ, సూర్య కాంతమ్మ, నారమ్మ,కలమ్మ, శోభ, నర్సింగ్ రావు, శ్రీను వాస్, భువనేశ్వరి, నర్సమ్మ, మంగ, నరసింహ అందరూ బాగానే తమ పనులు తాము చేసుకుంటున్నారు. నర్సమ్మ అన్ని వంటలు, కేర్ టేకింగ్ చేసు కుంటుంది.

కొత్తగా ఆశ్రమం లోకి 68 సంవత్సరాల లక్ష్మి అనే వృద్ధురాలిని తీసుకొని వచ్చారు. ఆమెకు ఒక కొడుకు, ఒక కూతురు. కొడుకు మానసిక స్థితి సరిగ్గా లేక ఇల్లు విడిచి తిరుగుతున్నాడు. కూతురు ఒక 5-6 సంవత్సరాలు చూసుకోగలిగినది. ఆర్థికంగా, ఇంటి పరంగా పరిస్థితి బాగోనందున ఇక్కడ తనను కడ దాకానే కాకుండా, చచ్చిన తరువాత కూడా దహన సంస్కారాల సహితం చూసుకుంటారనే భరోసాతో అభయ గురించి మన సంస్థలో మగ్గం నేర్చుకొని లబ్ధి చెందిన తమ బందువు నుండి తెలుసుకొని, అభయ ఆనంద నిలయంలో తనని చేర్చడానికి వచ్చారు. ఇటువంటి స్థితి ఏ తల్లి దండ్రులకు రాకూడదని ప్రార్థిస్తూ తనని చేర్చుకున్నాము.

అభయ ఆనంద నిలయం కి ఎంతోమంది దాతలు నిస్వార్థంగా సేవలు అందించడం జరుగుతుంది. ఆశ్రమ వాసులంతా అభయ కు సహాయ సహకార లందిస్తున్న దాతలందరికి బాగుండాలని ప్రార్థనలు చేస్తున్నారు. శ్రీ వెంకటేష్, శ్రీ మల్లికార్జున గారు ప్రతి నెల వేల రూపాయలు విలువ చేసే మందులు అందిస్తున్నారు. అలాగే శ్రీ నాగేశ్వర రావు గారు (Continental Chemical Earth, Hyderabad) ప్రతి నెల వారి భూరి విరాళం పంపుతున్నారు. శ్రీనివాస్ గారు, రైస్ మిల్స్, మిర్యాల గూడ నెలకు అవసరమయ్యే 100 కిలోల బియ్యం అందిస్తున్నారు. ఎంతో మంది దాతకు వారి ప్రత్యేక దినాలను అభయ నిత్యాన్న సేవకై విరాళం ఇచ్చి సాయం చేస్తున్నారు. ఇలాంటి మహానుభావులకు మేము సదా కృతజ్ఞులమై వారికి మంచి జరగాలని ప్రార్థిస్తున్నాము. - **Ch.మంగ, కోఆర్డినేటర్, అభయ ఆనంద నిలయము, ఇబ్రహీం పట్నం, తెలంగాణ.**

No mother on this earth should have such a situation in life... We at abhaya Home of Happiness heartfully welcomed Lakshmi (68) hope she will peacefully love here for the rest of the life. - **Team abhaya**

# abhaya FOUNDATION
## Educare Update

### D.Shanmukeshwar (B.Tech)



I am D.Shanmukeshwar from Uravakonda, Ananthapuram Dist., Andhra Pradesh . I completed my 10th standard from ZPH School, Uravakonda with the score of 70% in the year of 2019 and I completed my Intermediate from SK.Govt.Junior College in the year 2021. Due to financial issues I had to prepared myself for the EAMCET entrance exam and cracked 31429 rank for which I was alloted seat in Anantha Lakshmi Institute of Technology and Sciences (ALTS), CSE branch, Anantapuram. My father D. Nagaraju and mother D. Sujatha, a weaver and run the family. Recently my dad underwent a surgery for gall bladder issue and mother undergone for fibroids. I had a sibling by name D. Shanthi who suffered with health issues for 2 years and breathed last in the year 2022. All these situations disturbed us financially, mentally and physically spending time and money around hospitals. There are times where i thought of giving up studies and start working. But some how I was consistent in continuing studies. With these reasons I could not focus on studies and I had back logs in the first two years of my B.Tech. I have cleared all of them patiently and entered in to third year. Till now cleared institution fees with fee reimbursement and managed hostel fees with difficultly. I request abhaya to support me for my fourth year by paying college fees of Rs. 37,000/- and hostel fees of Rs. 60,000/-. I am preparing for the upcoming GATE exam. I would be grateful if you could help me out this year. Thanking you in anticipation.

**Team abhaya considering his pathetic situation offerres to pay his College Fee in full on a promise that he would return it on receipt of his reimbursement from the Govt. Further, offered him lodging and boarding for free at abhay campus at Rotarypuram. The team also given him a part time job in abhaya to work on abhaya Social Media Handles for few hours in a day. Let's hope he will make use of these opportunities in life and come out successfully.**

### Dr. P. Sai Latha, MBBS, MS, DNB (OBGY)

I am thrilled to announce the latest addition to my achievements. I have successfully passed the DNB (Diplomate of National Board) exams. My journey with abhaya has been anything but not ordinary. At every turn, abhaya has played a pivotal role, turning my life's moments into miracles. I extend my heartfelt gratitude to the abhaya Educare Wing for consistently nurturing students like myself, directly or in indirectly possible ways.




*Dr K Sai Latha, MBBS, MS, DNB (OBGY)... an inspiring journey of 12 years*



## Aishwarya Sheshadri, MBA (CA aspirant)



Myself Aishwarya Sheshadri from Vikarabad. I am doing early morning exercises considering sciatica pain. There after my revision for CA Inter exams are going with 8-10 hrs of preparation per day. Hoping to clear these exams scheduled from 3rd May.

Even though focusing on this exam, simultaneously applying for jobs with MBA degree as a part of plan B. As children got summer vacation, I stopped conducting tuitions. I thank abhaya for the continuous support and encouragement.

## T.Shanmukh (B.Tech)



My name is T Shanmukh, currently pursuing third year B.Tech in the CSM (AIML) Branch, TKR college of Engineering and Technology, Hyderabad Each subject, two units were covered along with the submission of assignments. Only five CRT classes, Internal labs were completed. Currently Mid term exams are going on with best possible preparation. I have paid Rs. 1000/- towards Shiznay event which is mandatory at college. I am deeply indebted to abhaya for supporting me always in all ways.

## Ganesh Raja, Engineering ( NIT)



I am Ganesh Raja, NIT, Trichy. As of now CT exams got completed, lab externals are scheduled in the upcoming and semester exams scheduled from 16th to 22 nd of May. Apart from academics, I got myself enrolled in a workshop which is about spider robot controlled by human gestures. I learnt different softwares and basics like visual Studio code, anaconda, fusion 360, Arduino IDE. I am blessed to learn such things in my life just because of abhaya. Thank you very much.

## abhaya's education scholarship program

abhaya's education scholarship program is aimed at supporting poor & meritorious students who would be pursuing higher education in India.

We at abhaya believe that no meritorious student in the country should suffer for lack of financial resources. But, merit alone is not the criteria for seeking support from us. If a student is MERITORIUS, GOOD, POOR and ADMITTED for higher education through Government admission process, abhaya is there to lend support till he/she settles in his/her life.

abhaya Foundation is established in the year 2006 and is working relentlessly for the welfare of deserving students since then. Hundreds of students settled in their lives with our financial support and with our guidance we could impart good value systems and groom them into responsible citizens.

Any student who is in need of financial support, may approach us by sharing the details listed below to abhayafoundation@yahoo.com.

1. Note on student and family
2. Application seeking support (free format)
3. Proof of Merit
4. Proof of Income
5. Aadhar Copy
6. Address Proof
7. Bank Account
8. Admission Details
9. Fee particulars
10. Institution's Bank details
11. Reference by abhaya Donor
12. Personal undertaking to follow the guidelines of abhaya Foundation.

If the application is accepted, the student will be called for a personal interview and all the original documents will be verified. If the student is selected for the scholarship program, he/she will be admitted into “abhaya students group” and necessary financial support will be provided.

Interested students may apply.

# 52. నిరాశ - Balachandra




## సమస్య:

అయ్యా నేను ఎంత చదివినా నాకు అంతంతమాత్రంగానే ఫలితాలు వస్తున్నాయి. ఎన్నో సార్లు కష్ట పడినా కానీ పెద్దగా ఫలితం రాలేదు. దానితో నాకు నిరాశ కలుగుతుంది, ఇక ఇంకోసారి ఎప్పుడైనా గట్టిగా ప్రయత్నం చేద్దాము అని అనిపించినా నన్ను నిరాశ భావంతో... ప్రయత్నం చేస్తే మాత్రం వచ్చేది ఏముంది అని అనిపిస్తుంది. ఇలా అనుకుని అనుకుని నిరాశ వాది గా మరిపోతానని భయమేస్తుంది! అలా అని ఆశావాదిని అయ్యే ప్రయత్నం చేస్తే మంచి ఫలితాన్ని ఆశించి అది రానప్పుడు వచ్చే నిరాస తట్టుకోలేకపోతున్నాను దయచేసి ఇ నా సమస్యకు సరి అయిన సొల్యూషన్ ఇవ్వండి.

## వివరణ:

పిల్లలు నిజానికి చాలామంది ఆశావాదం అంటే అంత మంచే జరుగుతుంది అని అనుకోవడం అని అనుకుంటారు. కానీ నిజం ఏమిటో తెలుసా ఆశావాదం అంటే, ఏది జరిగినా అంతా మన మంచికే అని అనుకోవడం. ఈ చిన్న కిటుకు తెలియక చాలామంది మల్లగుల్లాలు పడుతున్నారు. పెద్ద వాళ్లెప్పుడు చెప్తుంటారు. . . ఏదైనా పని ప్రారంభించడానికి ముందు కీడెంచి మేలెంచాలి అని. కారణం ఏంటంటే అప్పుడు మనము దుర్భరమైన పరిస్థితులను కూడా ముందే ఊహించడము వలన కష్టాన్ని నష్టాన్ని ధైర్యంగా ఎదుర్కోవచ్చు. అలాగే...ఇక ఒక సారి పని మొదలు పెట్టామంటే... ఇక ఏమి జరిగినా అన్ని మన మంచికే అన్న దృక్పథం తో ముందుకు సాగాలి. అప్పుడు అపజయాలను కూడా సోపానలుగా మార్చుకుంటూ విజయ పథంలో పయనించే సామర్థ్యం మనదవుతుంది.

మీరు మొదటిసారి ప్రయత్నించినప్పుడు ఫలితం రాలేదు, రెండోసారి కఠోర శ్రమ చేశారు అయినా ఫలితం రాలేదు. అని మూడోసారి కే నీరసం పొందారు, ఇది ఏమాత్రం సరైనది కాదు. ఒక్క అడుగు వెనక్కి పడినంత మాత్రాన మన మేమి వెనక బడినట్టు కాదు...బాణాన్ని చెవిదాకా సంధించి విడిచినట్లు...వెనక అడుగు వేయడం అన్నది తెలుసుకోవాలి. కొన్ని కొన్ని సార్లు కేవలం కఠోర పరిశ్రమ మనకు మంచి ఫలితాలను ఇవ్వదు, మనము సూక్ష్మంగా పరిశీలన చేయాలి మనం ఏ అంశంలో వెనుకబడి ఉన్నాము అని. చదవడంలో నా, సమస్యను అర్థం చేసుకోవడం లో నా లేక, సమాధానం గుర్తు పెట్టుకోవడం లోనా లేక దాన్ని నిత్య జీవితంలో అనుష్టించ లేక పోవడమా అని. అలా మన సమస్య ఎక్కడుంది అనేది మనం గ్రహించుకుని దానికి తగ్గట్టుగా మనం ప్రయత్నం చేయాలి. ఒకవేళ మీ వలన అది సాధ్యం కాకపోతే పెద్దల సహాయం తీసుకోవాలి. ఏదైనా సరే మొత్తానికి మంచి ఫలితాలు సాధించే వరకు మీరు పట్టు విడవక కూడదు.

నిజానికి నిరాశ కేవలం చదువులోనే కాదు జీవితంలో కూడా ఎప్పటికీ రాకూడదు. ఎందుకంటే అది ఒక మబ్బులా మీ కళ్ళను కమ్మేసి మీకు నిజాన్ని తెలియనివ్వకుండా చేస్తుంది. గుర్తుపెట్టుకోండి పిల్లలు ఇప్పుడే కాదు జీవితం లో ఎప్పుడైనా నిరాశని దరి చేర్చుకోకండి. మీ మనసులో నిరాశ జాడలు ఎక్కడైనా కనిపిస్తే వాటిని వెంటనే తుంచి పడేయండి.

ప్రతి చిన్న విసబయనికి మీరు నిరాశా నిస్పృహలకు లోనైతే...మీ వ్యక్తిత్వమే కాదు... మీ చుట్టూ వున్న ప్రపంచమే మీకు రుచించదు అని గుర్తుంచుకోండి.

**సూచనలు:**

1. వ్యక్తిత్వావికాస పుస్తకాలు చదవండి
2. జీవితంలో ఓటమి తోనే ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన వారి జీవితాలను పరిశీలించండి
3. ఆశ తో కాదు ఆశయంతో బ్రతకడం నేర్చుకోండి
4. నిరాశ మీ శక్తిని తుత్తినియలు చేస్తుంది.

## స్ఫూర్తి మంత్రం:


Hope is being able to see that there is light despite of the darkness.

## స్ఫూర్తి:

పంతొమ్మిది వందల శబ్దం లో, ఒక పిల్లాడి తల్లికి, పాఠశాల యాజమాన్యం నుండి ఒక లేఖ వచ్చిందట. ఆ లేఖ సారాంశం ఏమనగా "మీ పిల్లవాడు మానసికంగా ఎదగలేదు, మేము చెప్పే పాఠాలు అతను అర్థం చేసుకునే పరిస్థితిలో లేడు. కాబట్టి మీ పిల్లవాడిని బడికి పంపకండి. ఎందుకంటే ఏ పాఠశాల మీ పిల్లవాడికి బోధన చేయలేదు. "

ఆ లేఖ చదివిన తల్లి కంటతడి పెడుతూ వుంటే...ఆ చిన్న పిల్లవాడు చాలా అమాయకంగా ఏమైందమ్మా అని అదిగాడు. ఆ తల్లి ఇలా చెప్పిందట " నాయనా నువ్వు గొప్ప విద్యార్థి అట నీకు బోధించే సామర్థ్యం ఆ స్కూల్ వాళ్ల దగ్గర లేదట అందుకు నిన్ను పాఠశాలకు పంపవద్దు అన్నారు!"

అలా తనకు తెలిసిన పాఠాలు ఇంట్లోనే భోదించడము ప్రారంభించింది. ఇంతకి ఆ చిన్న పిల్లవాడు పెరిగి పెద్దయిన తరవాత ఏమయ్యాడో తెలుసా...ప్రపంచ ప్రఖ్యాత శాస్త్ర వేత్త అయ్యాడు. అతనే థామస్ అల్వా ఎడిసన్.



విద్యుత్కాంతి కనుగొని, కొన్ని దశాబ్దాలుగా కోట్ల మంది ప్రజల జీవితాల్ని, తద్వారా ప్రపంచాన్ని మార్చగలిగారు థామస్ అల్వా ఎడిసన్.

ఇంకో గమ్మత్తయిన విషయం ఏమిటంటే, 1000 సార్లు ప్రయత్నించి విఫలం అయిన తరువాత గాని ఆయన బల్బు ని కనుగొన లేక పోయాడు. అయిన విఫల ప్రయత్నాల గురించి, ఆయన తమాషాగా ఇలా చెప్పే వారట. నేను బల్బు 1000 మార్గాలలో ఎలా తయారు చేయలేమో కనుగొన్నాను అని. అంటే తన వైఫల్యాలను కూడా ఎంతో ఆశా వాహ్ దృక్పథము తో సమర్థించుకున్నారు.

ఇప్పుడు చెప్పండి పిల్లలు మీ లాగే రెండో ప్రయత్నానికి మూడో ప్రయత్నానికి విఫలం చెంది... ఆయన కూడా నిరాశ చెంది నిస్పృహతో అన్ని వదిలేసి వుండి వుంటే ఇవాళ మనం ఆయన అద్భుతమైన అవిష్కరణలను అనుభవించే వాళ్ళమా?

అదేవిధంగా ఆయన తల్లి... ఎవరో స్కూల్ వాళ్ళు రాసిన ఒక లేఖను పట్టుకుని ఆ పిల్లవాడిని ఒక మూల కూర్చో పెట్టి ఉంటే, అయన అంత గొప్పవాడు అయ్యే వాడా?

జీవితంలో గెలుపు ఓటములు అన్నవి సహజమే, గెలుపు వచ్చిందని పొంగి పోవడం లేదా ఓటమి వచ్చింది అని కుంగి పోవడం రెండూ తప్పే. అన్నిటినీ సమపాళ్లలో తీసుకుని ముందుకు వెళ్ళడమే జీవితం. మీ నిరాశానిస్పృహలకు స్వస్తి చెప్పి, స్థిర మైన చిత్తంతో...దృఢ మైన సంకల్పంతో...మడిమ తిప్పని ధోరణి తో ప్రయత్నం మొదలు పెట్టండి. విజయం తప్పక మీ వెంట పడుతుంది.

**గత సంచిక తరువాయి భాగం...**

## సన్యాసికి ఐదు నక్షత్రాల హోటల్ అనుభవం:

హోటల్ రమదా అమృత్సర్ లో ప్రఖ్యాత 5 నక్షత్రాల హోటల్. చాలా అందమైన విడిది అని చెప్పాలి. ఏ మూల చూసిన అందము మరియు సౌందర్యమే. డబ్బులు ఉండాలే గానీ భూలోకంలో స్వర్గాన్ని కూడా చూసేయచ్చు అనిపించింది నాకు. ఇక అక్కడ కేటాయించిన అద్భుతమైన గదిలో కాలకృత్యాలు ముగించుకొని... అల్పాహారం తీసుకుని... కూర్చున్నాము. తోటి యాత్రికులకు తీపి గుర్తులు అందించాలని... సాధ్యమయినంత మందికి ఫోటోలు తీశాను. అందరూ చాలా సంతోష పడ్డారు. ఈ రోజుల్లో సొంత వాళ్ళు కూడా కుటుంబ సభ్యులలో పెద్ద వాళ్ళను కాస్త ప్రక్కన పెడుతుంటారు. అలాంటిది వయసుతో సంబంధం లేకుండా అందరినీ పిలచి పిలచి వైవిధ్యంగా ఫోటోలు తీసాను. వారి ఆనందానికి అంతే లేదు అంటే నమ్మండి.

ఆ తరవాత మేమంతా నగరానికి 30 కిలోమీటర్ల దూరంలో ఉన్న అత్తారి వాఘ బోర్డర్ కు వెళ్ళాము.

**అత్తారి బార్డర్:** పాకిస్తాన్ సరిహద్దుగా వాఘా ప్రసిద్ధి చెందిన ప్రదేశం. మన దేశములో సరిహద్దు ప్రాంతం అత్తారి గ్రామములో ఉంది. మా అందరి సందర్శన యొక్క ఉద్దేశం ఏమిటి అంటే అక్కడ జెండా అవనతం వేడుకను చూడటమే. ఇది ప్రతి రోజూ రాత్రి పూట అధికారికంగా ఇరు దేశాల మధ్య ఉన్న సరిహద్దు ద్వారాలను మూసి వేయడం మరియు ఇరు దేశాల జాతీయ జెండాని అవనతం చేసే కార్యక్రమము అని చెప్పొచ్చు. ప్రతిరోజు సూర్యాస్తమయానికి ముందు జెండా అవనతం కార్యక్రమం జరుగుతుంది. భారత సరిహద్దు ప్రాంతంలో జరిగే ఈ వేడుకలో ప్రతిరోజు వేలాది మంది పర్యాటకులు ఇరు దేశాల వైపులా ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రదేశాలలో కూర్చుని కన్నుల పండుగ గా జరిగే కార్యక్రమాన్ని వీక్షిస్తుంటారు. వినోద కార్యక్రమంగా మొదలు పెట్టి ఈ కార్యక్రమము...ఇరు వైపులా చేరిన దేశాల వాళ్ళలో నిద్రాణమై ఉన్న దేశభక్తిని నిద్ర లేపే ప్రదర్శనగా మారి... మన వైపు చేరిన భారతీయుల నరనరములలో నిండుగా భారత మాత మీద అవ్యాజమైన ప్రేమను, అభిమానాన్ని చిగురింప చేస్తుంది. ఆ కోలాహలం అంతా ఇంతా అని చెప్పేందుకు వీలు కాదు. చిన్నా పెద్దా కులం మతం ప్రాంతం భాషా అన్న భేదం లేకుండా అందరూ అక్కడ జరిగే కార్యక్రమానికి. సైనికులు చేసే అద్భుత మయిన విన్యాసాలకు మైమరచి పోయి... ఉర్రూతలూగి... సింహాల్లాగా గర్జించడం చూడచ్చు. మొత్తం ఆ ప్రదేశం అంతా త్రివర్ణ రంజితమై...దేశభక్తి తో అందరినీ సమ్మోహితులను చేస్తుంది అనడంలో సందేహమే లేదు.

జాతీయ గీతం ఆలాపన తో అందరూ రోమంచితులై ఆనంద భాష్పాలు కారుస్తారు కూడా. దేశభక్తి నినాదాలు మరియు పాటలు కు వెర్రెత్తిన వాళ్లై పోయి అందరూ నృత్యాలు చేస్తారు. అంతే కాకుండా కొన్నిసార్లు సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహించబడతాయి.

ఆ సరిహద్దు వేడుకల్లో వందలాదిమంది విదేశీ పర్యాటకులు కూడా భారతీయులతో పాటు కలిసి చాలా చురుకుగా పాల్గొనటం చూసాను.



ఇక తిరోగమన సమయంలో పెద్దపెద్ద గర్జనలతో సైనికుల భారీ అడుగుల ముద్రలతో కవాతు చేసే సమయం అందర్నీ ఉద్వేగ భరితము చేస్తుంది. ఆ సమయంలో సరిహద్దు ఒక యుద్ధ భూమిల కనిపిస్తూ ఉంటుంది. సైనికులు తమ కాళ్ళను తమ తలల కంటే కూడా ఎత్తుగా పైకి లేపి చేసే కవాతును గ్రూప్ మార్చింగ్ అని అంటారు. వాళ్లకు మద్దతుగా ఇక అక్కడ చేరిన భారతీయులు పర్యాటకులు ఇరు వైపులా చేసే నినాదాలతో ఆ ప్రాంతం దద్దరిల్లి పోతుంది. మొత్తం 60 నిమిషాల పాటు కార్యక్రమం కొనసాగుతుంది.

ప్రధాన ఆకర్షణ ఏమిటి అంటే వీర వనితలు చేసే కవాతు. వారి పద ఘట్టనలకు ఆ మైదానం లో చేరిన వారు సింహ నాదాలు చేస్తుంటే చెవులు కాసేపు పని చేయడం ఆగిపోతాయి.

నిజం చెప్పాలి అంటే...ఇది కన్నులకు నిజమైన పండుగ. ఎవరికైనా ఆసక్తి ఉంటే. . . ఎవరైనా తమ ఉత్సాహాన్ని తక్షణము వంద రెట్లు పెంచుకోవాలి అని కోరుకుంటే ఈ కార్యక్రమం సమయంలో అక్కడ ఉండమని నేను సలహా ఇస్తున్నాను. ఇది దేశం కోసం ఒక జీవితకాలపు స్ఫూర్తిని అందిస్తుందని నేను ఖచ్చితంగా చెప్పగలను. ఆ భావోద్వేగాలు, జ్ఞాపకాలు మన హృదయ పీఠికలో దీర్ఘకాలముద్రలు వేస్తాయి అని దృఢంగా చెప్తాను కూడా.

రెండు దేశాల మధ్య పరస్పర సహకారం మరియు సామరస్య వాతావరణం నెలకొల్పడం అత్తారి సరిహద్దు వేడుక ప్రధాన లక్ష్యం. అలాగే ఈ వేడుక మన దేశ సరిహద్దును రక్షించడానికి సైనికులు చేసిన త్యాగాలను కూడా అర్థం చేసుకోవడానికి ఒక మంచి ప్రదేశము.

BSF అంటే బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్ అని అర్థం. కానీ నాకు మాత్రం బీయింగ్ ఇన్ సర్వీస్ ఫర్ ఫైటింగ్... భారత్ సర్వీస్ ఫస్ట్! అని స్ఫురించింది.



## స్వర్ణ దేవాలయం ప్రకృతిలో నిజమైన బంగారం:

బోర్డర్ నుండి మేము అమృత్ సర్ లోని స్వర్ణ దేవాలయం కు వెళ్ళాము. గోల్డెన్ టెంపుల్ గా ఈ ప్రదేశం ప్రఖ్యాతి చెందింది. ఇది సిక్కు మత ప్రధాన క్షేత్రం మాత్రమే కాదు మానవ సౌభ్రాతృత్వం మరియు సమానత్వానికి ప్రతీక. ప్రతి ఒక్కరూ కుల ,మత, జాతి భేదాలు లేకుండా ఆధ్యాత్మిక స్వాంతన మరియు మతపరమైన సాఫల్యతను పొందవచ్చు. ఇది సిక్కుల అస్తిత్వానికి, కీర్తి ప్రతిష్టలకు, చరిత్రకు మరియు వారసత్వమునకు నిలువెత్తు నిదర్శనంగా నిలుస్తుంది.

శ్రీ హర్మిందర్ సాహెబ్ యొక్క తత్వశాస్త్రం, భావజాలం, అంతర్గత మరియు బాహ్య సౌందర్యం అలాగే చారిత్రాత్మక వారసత్వం గురించి రాయటం చాలా ముఖ్యమైన విషయం. ఇది వర్ణనకంటే కూడా మన అనుభవానికి సంబంధించిన విషయం. అయితే అవగాహన కోసము నేను అమృత్ సర్ స్వర్ణ దేవాలయ విశేషాల గురించి సంక్షిప్త వాస్తవాలను ఇక్కడ పొందుపరుస్తున్నాను.

స్వర్ణ దేవాలయాన్ని శ్రీహర్మేందర్ సాహెబ్ లేదా శ్రీ దర్బార్ సాహెబ్ అని పిలుస్తారు.

ఇది గొప్ప అందమైన మరియు ఉత్కృష్టమైన శాంతియుత ప్రదేశం.

శ్రీ హరిమిందర్ సాహెబ్ అంటే దేవుని ఆలయము.

సిక్కు మతం యొక్క అతి ముఖ్యమైన పుణ్య క్షేత్రం ఇది.

నిజానికి ఇది ఒకప్పుడు దుర్గమ అడవి మధ్యలో ఒక చిన్న సరస్సు. ఈ స్థలము పురాతన కాలం నుండి ప్రాధాన్యత పొందినది. ఇక్కడికి యోగులు ఋషులు ధ్యానం కోసం వచ్చేవారు.

బుద్ధుడు కూడా ఈ ప్రదేశంలో ధ్యానంలో గడిపినట్టు తెలుస్తుంది

బుద్ధుడి తర్వాత 2000 సంవత్సరముల తర్వాత ఇంకొక తత్వవేత్త శ్రీ గురునానక్ ఇక్కడికి వచ్చారు. 1469 నుంచి 1539 వరకు ధ్యానం చేస్తూ ఇక్కడ జీవితం గడిపారు.

స్వర్ణ దేవాలయాన్ని 1574లో నాలుగవ సిక్కు గురు రాందాస్ నిర్మించారు .



ఐదవ సిక్కు గురువు అర్జున్ దాస్ గురుద్వారా నిర్మాణాన్ని ప్రారంభించారు. డిసెంబర్ 58 లో ముస్లిం మత పెద్ద పునాదిరాయి వేశారు.


గురు అర్జున్ దాస్ శ్రీ హర్ మందిర్ సాహెబ్ ని ఈ పవిత్ర సరస్సు మధ్యలో నిర్మించేలా రూపొందించారు.

దాన్ని నిర్మాణము తర్వాత సిక్కు మత పవిత్ర గ్రంథం అయిన ఆది గ్రంథాన్ని కూడా స్థాపించారు.

(ఇంకా వుంది)

# abhaya FOUNDATION

## Enlightenment













## శ్రీ రామ నవమి శుభాకంక్షాలు.

**రామో విగ్రహవాన్ ధర్మః** అని అంటారు తెలుసు కదా. మరి అంతగా ధర్మానికి ప్రతి రూపంగా... అపురూపంగా... అనాది కాలం నుండి మనము దేవుడిగా కొలిచే శ్రీరామ చంద్రుడిని మనం కూడా ఆదర్శముగా తీసుకుంటే ఎలా వుంటుందో ఆలోచించండి. శ్రీ రాముడిని షోడశ కళా పరిపూర్ణుడని పిలుస్తారు. అంటే 16 దివ్య లక్షణాలు కలిగి వర్ధిల్లు వాడని అర్ధం. ఆ 16 కళలే అతనిని అందరి వాడిగా తీర్చి దిద్దాయి. ఈ శ్రీ రామ నవమి పర్వదినం నాడు. . . క్రింద పేర్కొన్న శ్రీరాముడి లక్షణములలో కనీసం కొన్నింటిని అయినా మన వ్యక్తిత్వం లో మమేకం చేయ గలిగితే బాగుంటుంది కదా! ఆలోచించి ఆచరించే ప్రయత్నం చేద్దాం.

1. గుణవంతుడు 2. బలవంతుడు 3. ధర్మవంతుడు 4. కృతజ్ఞుడు 5. సత్య వంతుడు 6. ధృఢ చిత్తుడు 7. శీలవంతుడు 8. సర్వ హితుడు 9. విద్వాంసుడు 10. సమర్ధుడు 11. ప్రియదర్శనుడు 12. ఆత్మనివాసుడు 13. జిత క్రోధుడు 14. మేధావి 15. అనసూయుడు 16. సుర పూజ్యుడు

శ్రీ రాముని దివ్యావతారం మానవాళికి మహోన్నత వరం. వారి జన్మ స్థానంగా పిలువ బడే అయోధ్యలో వారికి అద్భుత మందిరం ఆవిష్కృతమై...వారు బాలాక్ రాంగా వెంచేసారు. కానీ మన హృదయాలలో వారికి మందిరం కట్టు కుంటే అప్పుడు మనమే శ్రీరామ నివాసముగా మారి... మనమెక్కడుంటే అక్కడ శ్రీరామ రాజ్యము ప్రకటితమవుతుంది.


**శ్రీరామనుగ్రహ ప్రాప్తిరస్తు... ప్రేమానురాగములతో మీ బాలచంద్ర**



Sri Rama nama Sapthaham, Anantapuram



Visit to differently abled girls at Meenakshamma Trust, Anantapuram



## Future Kids School donated Rs.1,00,000/-

Thank you so much for taking the time from your busy schedules to come and spend a little time at Future Kids School charity show. We hope that Rs.1,00,000/- donation from the bottom of our hearts reaches the people in need from children to senior citizen. On behalf of The Future Kid's family, Once again thank you so much for coming and giving us the opportunity. - **Kaushal Talluri, SLC HEAD, FKS, Hyderabad**






ప్రశాంతి వైపు చేసే ప్రయాణం ఒక ప్రమాణం
నిలయములోకి ప్రవేశిస్తే నిర్మల హృదయం
స్వచ్ఛంద సేవకులు మనల స్వచ్ఛంగా చేస్తారు
నల్ల బండలపై కూర్చుంటే తమస్సు... తపస్సు

ధ్యాసతో వేచి వుంటే ధ్యానమై పోతుందక్కడ
సమయము సత్ చింతనతో మమేకవుతుంది
సంయమనము అందరికీ సాధనవుతుంది
వేద ఘోషలక్కడ వేదనను పారద్రోలుతాయి


భజన భక్తులను భగవంతునితో బంధిస్తుంది
కాలం కాస్తా కరుణతో కనికరించి నిల్చి పోతుంది
సమస్త లోకా సుఖినోభవంతు అక్కడే వింటాము
సాయి నామ స్మరణతో సమాధి దర్శనం చేస్తాము

సమాధి ముందు సమాధానం తెచ్చుకుంటాము
నన్ను, నీ సాధనంగా చెయ్యని వేడుకుంటాము
భౌతికంగా కనిపించని స్వామికై వెతుక్కుంటాము
తదాత్మ్యముతో సాయిని యదలో నిల్పుకుంటాము

సత్య సాయి ఆరాధన నిత్య సేవకు ఆలంబనం
సత్య సాయి ఆదరణ పొందినోళ్ళ జన్మ సుకృతం
సత్య సాయి ఆచరణ మనకు జీవితారోహణం
సత్య సాయి ఆదర్శం అందరికీ ఇక శిరోధార్యం

**ప్రేమతో...ప్రార్థనలతో...బాలచంద్ర**
**ప్రశాంతినిలయం - 24.04.2024**



The journey to Prasanthi is a standard
The entry into abode brings in peace
Sevadal purify the bodies before
entry Waiting becomes penance on blacktiles.

The focus transformed into meditation
Time dissolves itself with godly thinking
Harmony becomes everyone's lifestyle
Suffering disappears hearing Vedam

Bhajans bind devotees to the God within
Time stands still uniting with the divine.
Wish for well-being of all worlds
Chanting HIS Name we touch Samadhi

We will get the answer before thy feet
Beg HIM to make us as his instruments
Search for HIM... who is formless
Install Sai in Heart... feel one with HIM

Worshiping HIM is an eternal service
Blessed those who are his patrons
Practicing ideals is a lifeline for us
Sathya Sai is our guiding principle!

**With Love...Prayers: Balachandra**
**Prashanthi Nilayam - 24.04.2024**

# abhaya FOUNDATION

## abhaya SoulDears




On this special day, we celebrate the remarkable CS G Raghu babu, a shining example of professionalism and brilliance. His dedication to life, coupled with an unwavering commitment to excellence, sets him apart as a true leader in the field. His profound expertise and innovative approach have not only made a lasting impact but have also served as a source of inspiration for many aspiring professionals. His tireless efforts and relentless pursuit of perfection have earned him the respect and admiration of colleagues and peers alike. Beyond his professional achievements, his humanity, caring nature and love for others shine brightly. His genuine concern for the well-being of those around him and his willingness to lend a helping hand are testaments to his compassionate soul. May his birthday be filled with the same warmth and kindness that he so generously shares with others, and may he always find fulfillment and joy in his endeavors. Happy Birthday to a remarkable individual who is a beacon of light & love - **Team abhaya.**




Happy Birthday to CA AV Sathish Kumar the Founder Trustee of abhaya Foundation! For 18 remarkable years, he has been guiding abhaya with unwavering dedication and kindness. His altruistic spirit not only inspires others but also reflects in the hearts and actions of his family members, who join him in the noble pursuit of serving others. On this special day, we celebrate his profound impact and pray for his continued wellbeing, grateful for the privilege of knowing such an extraordinary individual.

May CA AV Sathish Kumar's birthday be a joyous occasion filled with love, laughter and appreciation for his remarkable contributions. His enduring commitment to abhaya and its mission serves as a beacon of hope and compassion, touching the lives of many. As we reflect on his selfless deeds and boundless generosity, we are reminded of the profound difference one person can make in the world. Here's to a day as exceptional as he is, and to many more years of spreading kindness and making a positive difference in the lives of others.
- **Team abhaya**

Happy Birthday to abhaya SoulDear Srinivasa Rao, Kurnool, a beacon of dedication and compassion! For over two decades, he has been the stalwart support for abhaya Foundation, embodying resilience and unwavering commitment. His steadfastness has been instrumental in shaping the organization's impact and fostering positive change in the community. He is instrumental behind abhaya Home of Happiness and abhaya Nithyanna Seva Scheme.



As a responsible patriarch, Srinivasa Rao extends his caring nature beyond his family, embracing all with warmth and empathy. His altruistic spirit knows no bounds, as he consistently finds reasons to uplift and assist others.



Happy Birthday to Sri Venkat Guruji our incredible human being, math teacher and community leader! His unwavering commitment to education and service shines brightly in everything he does. Through his tireless efforts, he not only imparted knowledge but also instilled hope and transformed the lives of countless underprivileged students. His initiatives in the field of Education, Empowerment & Environment are truly admiring. The Super 60 and Niswartha Foundation embody selflessness and compassion, providing opportunities for those who need it most. His dedication goes beyond the classroom, reaching into the hearts and minds of both students and the community.

As we celebrate his birthday, let it be a reminder of the profound impact he had and continue to create. May his birthday be filled with the same joy and inspiration he brings to others every day. Here's to many more years of making a difference and shaping bright futures. Happy Birthday! - **Team abhaya.**

Please join hands, heads and hearts in wishing our SoulDear CS Dasari Sridevi, Company Secretary, CCL Products (India) Lord., Hyderabad and rock support to the cause of abhaya Foundation since its inception. We feel very proud to have such people in our journey of doing selfless work. She is one of the reasons behind CCL association with abhaya. We offer our prayers for her well being. - **Team abhaya**













# abhaya FOUNDATION

## Prof Kamaraju Anilkumar! ignited my oratory!!






He breathed his last on 2nd April 2024 at Puttaparthi...I dedicate my thoughts to the loving memory of My Master.

He is a beacon of light, now merged with the Almighty. He leaves behind a legacy of unparalleled devotion and service. Profoundly, he translated the divine discourses of Sri Sathya Sai Baba into English for decades, bridging hearts and minds across languages all over the globe.

His spirit, a guiding force, inspired millions, weaving threads of love and understanding in the tapestry of humanity. Until his final breath, he served the Sai Mission tirelessly, a testament to his unwavering commitment and boundless compassion.

At 80, he gracefully concluded his earthly journey, leaving imprints of wisdom and kindness on all who were fortunate to know him. A leader among leaders, he exemplified the essence of unity and embraced all as friends, transcending boundaries and differences.
In homage to Prof Kamaraju Anilkumar, may his legacy of love and service continue to illuminate our paths, guiding us towards a world of Love & Service.

I had the fortune of knowing him for the past 4 decades...it was he who ignited my oratory skills when I was just 12 years old and that was when I first met him. I am indebted to Sri Sathya Sai Baba who granted such SoulDears to the world. I resolve to lead my life in his path to be dear to GOD and share a brief video dedicating to him. - **Balachandra**






72. ఆ.వె॥ బ్రతుక నేర్చు విద్య, బంధు గణము, ఆస్థి।
సగటు మనిషి వారసత్వ మవగ॥
అడుగు జాడలిడె దరసమాన్యులెందరో।
వినుర బాల చంద్ర వినయ సాంద్ర॥

**భావం :** వారసులకు అందరు బ్రతికే విద్యను, సంపత్తిని వారసత్వంగా ఇస్తే, కొందరు కారణ జన్ములు లోకమంతటికీ తమ నడతను నడకతో ముద్రించిన అడుగు జాడలనే వారసత్వ ఆస్తిగా ఇస్తారు.



# Important for abhaya Donors

**abhaya** FOUNDATION ®
Central Office:
abhaya, 502
Vipanchi Residency
Masab Tank
Kahirathabad
Hyderabad -028

**As per the new amendments in FCRA act, abhaya has opened a new current account at SBI, New Delhi branch for Foreign Contributions.**

All **Indian Donations** must be through **Axis Bank** / **State Bank of India**

**Please do not deposit / transfer Indian Donations in / to State Bank, FCRA Account**

Quote Name, Nationality, Phone, Address, E-Mail & PAN while sending contributions

**Foreign Donors**

| | State Bank of India | AXIS BANK | AXIS BANK | AXIS BANK | State Bank of India (Foreign Donors) |
|---|---|---|---|---|---|
| Beneficiary : | abhaya FOUNDATION | abhaya FOUNDATION (General) | abhaya FOUNDATION (Corpus) | abhaya Home of Happiness | abhaya FOUNDATION<br>FCRA Account |
| Account No : | 33292038898 | 910010042902046 | 920010070298534 | 912010024839320 | 40101299440 |
| MICR Code : | 500002074 | 500211002 | 500211002 | 500211002 | Swift Code: SBININBB104 |
| IFS Code : | SBIN0004155 | UTIB0000008 | UTIB0000008 | UTIB0000008 | SBIN0000691 |
| Bank : | State Bank of India | AXIS Bank Ltd | AXIS Bank Ltd | AXIS Bank Ltd | State Bank of India |
| Address : | Plot No. 1272<br>Road No. 63A<br>SPL PBB, Jubilee Hills<br>Hyderabad | 6-3-879/9/B, 1Floor<br>G. Pulla Reddy Bldg<br>Green Lands<br>Begumpet Road<br>Hyderabad - 500016 | 6-3-879/9/B, I Floor<br>G. Pulla Reddy Bldg<br>Green Lands<br>Begumpet Road<br>Hyderabad - 500016 | 6-3-879/9/B, I Floor<br>G. Pulla Reddy Bldg<br>Green Lands<br>Begumpet Road<br>Hyderabad - 500016 | FCRA Cell, SBI<br>New Delhi Main Brach,<br>II Sansad Marg<br>New Delhi - 110001 |

**All the donations will be exempted under 80G** | abhayafoundation@yahoo.com | www.abhayahome.org | www. abhayafoundation.org